నర్తు రామారావుకు అభినందనలు



సోంపేట: రామారావును అభినందిస్తున్న నాయకులు

సోంపేట: స్థానిక సంస్థల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావుకు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, మద్దు రాజారావు, బుద్దాన శ్రీకృష్ణ, మర్ల శంకరావు, కొట్నీ శ్రీనివాసరావు తదితరులు శ్రీకాకుళంలో మంగళవారం రామారావును కలుసుకొని అభినందించారు.

బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

కోటబొమ్మాళి: బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి చెందిన నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే యాదవులకు గుర్తింపు

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే తమ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు వచ్చిందని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, కవిటి వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కడియాల ప్రకాష్ అన్నారు. కంచిలిలో వారు మాట్లాడుతూ.. నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దట్టి అజయ్, కొర్రాయి వాసు, జిల్లా యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, నాయకులు



కంచిలి: సమావేశంలో మాట్లాడుతున్న యాదవ మహాసభ ప్రతినిధులు

ప్రజలకు అండగా నిలవండి

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

నందిగాం: గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు గ్రామాల్లో ప్రజలకు చేరువగా ఉండి వారి కష్ట, సుఖాల్లో పాలు పంచుకోవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. దిమ్మిడిజోల, హర్షబడ సచివాలయాల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులతో మంగళవారం సమావేశమయ్యారు. రెండు సచివాలయాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సమస్యలు అడిగి తెలుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన వారికి పథకాలు అందేలా చూడాలన్నారు. సమావేశంలో జగనన్న సచివాలయ కన్వీనర్ల మండల సమన్వయకర్త జడ్యాడ జయరాం, నాయకులు యర్ర చక్రవర్తి, బాలక మధు, కింతల ధర్మారావు, పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి, తిమె ఫాల్గుణరావు, తమిరె బలరాం, రేగల కూర్మారావు, మలపాల సంజీవరావు, తమిరె దేవేంద్ర, కొల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన

కాశీబుగ్గ: టెక్కలిపట్నం పంచాయతీ గోపివల్లభాపురం గ్రామంలో నవధాన్యాల సాగుపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సీహెచ్ నాగరాజు వివిధ అంశాలను రైతులకు వివరించారు. సర్పంచ్ పానిల పద్మ, నాయకుడు కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులు మహిళా రైతులు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది ఉంగ సనత్‌కుమార్, అవుగాన షణ్ముఖరావు, ఇచ్ఛాపురం కూర్మారావు పాల్గొన్నారు.

సోంపేటలో రామకృష్ణ పరమహంస జన్మదిన వేడుకలు

సోంపేట: రామకృష్ణాసేవా సమితి ఆధ్వర్యంలో సోంపేట పట్టణంలోని రామకృష్ణ ప్రార్థన మందిరంలో రామకృష్ణ పరమహంస 188వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటంతో తిరువీధి నిర్వహించారు. అనంతరం భగవద్గీత పారాయణం, రామకృష్ణ పరమహంస ప్రవచన కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు జి.శంకరరావు, ఎం.అప్పారావు, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ దర్యాప్తు



దర్యాప్తు చేస్తున్న డీఎస్పీ శివరామిరెడ్డి

మందస: మందస గౌడవీధిలో జరిగిన ఓ వివాదంపై అందిన అట్రాసిటీ ఫిర్యాదుపై కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి మంగళవారం దర్యాప్తు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గౌడవీధిలోని వాసుదేవమహారణ, గంగామహారణకు వారసత్వంగా వచ్చిన స్థలంలో కుమార్తెల్లో ఒకరైన హేమలత ఆమె భర్త సవర సామ్యూల్ ఇళ్లు నిర్మించుకుంటున్నారు. ఇదే వీధికి చెందిన బిజయ్‌గౌడ, సురేష్‌గౌడ అడ్డుకుని కులం పేరుతో దూషించారని ఈ నెల 17న మందస పోలీసులకు సవర సామ్యూల్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఎస్పీ శివరామిరెడ్డి, ఎస్సై వై.రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యక్షసాక్షులను విచారించారు. కాగా గౌడవీధిలో గిరిజనులను ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగించేలా అధికారులు న్యాయం చేయాలని దళిత, గిరిజన జిల్లా నాయకులు జె.రాజు(కామయ్య), ఎస్.కృష్ణమయ్య, అడ్డాడు, చిన్నబాబు, ప్రకాశ్‌లు కోరారు.

సంక్షిప్తంగా..

పెద్దరోకళ్లపల్లిలో ఆలయ ప్రతిష్ఠ

టెక్కలి: పెద్దరోకళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన రామలింగేశ్వర ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. సర్పంచ్ రామపాత్రుని అనుషా, నాయకుడు మురళీరెడ్డి, కమిటీ ప్రతినిధి ఆర్.రాజశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటబొమ్మాళి: స్థానిక 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులు చేపడుతున్న కారణంగా బుధవారం ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీ విష్ణుమూర్తి, ఏఈ బి.వి.సురేష్ మంగళవారం తెలిపారు. కోటబొమ్మాళి టౌన్, కిష్టుపురం, పాకివలస, చిన్నసాన, జియ్యన్నపేట, కన్నేవలస, శ్రీపురం ,జర్జంగి కస్తూరిపాడు, తర్లిపేట, పాడుగుపాడు గ్రామాలకు విద్యుత్ ఉండదని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

కోటబొమ్మాళి: దంత గ్రామానికి చెందిన బొమ్మాళి శివ ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరప్పు గోవిందరావుపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. బాకీగా తీసుకున్న డబ్బులు అడిగినందుకు గోవిందరావు తనను కులం పేరుతో తిడుతూ దాడి చేసికొట్టినట్టు శివ ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై షేక్ మహమ్మద్ అలి తెలిపారు.

టెక్కలిలో బీజేపీ కార్యాలయం ప్రారంభం

టెక్కలి: టెక్కలి పట్టణంలో బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆ పార్టీ నాయకులు బి.ఉమామహేశ్వరరావు, పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జి పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సోంపేట: సోంపేట ఇండోర్ స్టేడియంలో తైక్వాండోలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు శ్రీకాకుళం జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ముగ్గురు బంగారు, ఆరుగురు వెండి, ముగ్గురు కాంస్య పతకాలు సాధించారని శిక్షకులు ఎన్.లోకేష్, త్రినాథ్ తెలిపారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సోంపేట: మామిడిపల్లి గ్రామానికి చెందిన వలస కార్మికుడు కె.ధర్మారావు అనారోగ్యంతో గల్ఫ్‌లో ఇటీవల మృతి చెందాడు. దీంతో గల్ఫ్‌లోని కార్మికులు రూ. 75 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని ధర్మారావు కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో మంగళవారం అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు దున్న మాధవరావు, యూత్ కోఆర్డినేటర్ పాతిన నాని తదితరులు ఉన్నారు.

నగరంపల్లిలో 'రెడ్ బుక్ డే'

వజ్రపుకొత్తూరు రూరల్: సోషలిజంతోనే పీడిత ప్రజల విముక్తి సాధ్యపడుతోందని సీపీఎం నాయకుడు బమ్మిడి ఆనందరావు అన్నారు. కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక అవిష్కరించి 175 ఏళ్లు అవుతుందన్న నేపథ్యంలో నగరంపల్లి గ్రామంలో మంగళవారం సంఘ నాయకుడు ఎన్.చంద్రయ్య అధ్యక్షతన 'రెడ్ బుక్ డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్ల్‌మార్క్స్ రచించిన పుస్తకం ప్రపంచ గమనాన్ని మార్చిందన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు జరగటమే కాకుండా అనేక విప్లవాత్మక మార్పులకు కమ్యూనిస్టు ప్రణాళిక దిక్సూచిగా మారిందన్నారు. శ్రామికులు సంఘటితంగా ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకోవడమే మన ముందున్న లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి.భాస్కరరావు, బి.రామకృష్ణ, డి.భానుమతి, భీమారావు, డి.చలపతిరావు ఉన్నారు.

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	56,150-00
బంగారం(22సి. 10గ్రా.)	51,800-00
వెండి (కిలో)	71,200-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹95	₹160	₹ 170





























ప్రభుత్వ ఆశయాన్ని విద్యార్థులు నెరవేర్చాలి

మందస: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో విద్యను బలోపేతం చేస్తోందని నాడు–నేడు పథకం నాన్ అకాడమిక్ అధికారి, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. పొత్తంగి–సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన విద్యా విధానాలు దేశానికే ఆదర్శంగా మారుతున్నాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలందరికీ ఉత్తమ విద్య అందివ్వడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందన్నారు. విద్య కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తోందన్నారు. ఉన్నత విలువతో కూడిన ఉత్తమ విద్యను ఉపాధ్యాయులు అందివ్వాలని కోరారు. నాడు–నేడు పనులు నాణ్యతతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినులు దువ్వు షణ్ముఖదేవి, మద్దిల మనీషా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని చెప్పారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ శివప్రసాద్‌మహంతి, హెచ్ఎం సీహెచ్ విశ్వనాథం, ఉపాధ్యాయులు నగిరి కరుణాకర్, గవ్వ భీమారావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు

పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రేపు

టెక్కలి: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 23వ తేదీన టెక్కలి పశు సంవర్థక శాఖ డీడీ కార్యాలయంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డీడీ వి.జయరాజ్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డివిజన్ స్థాయిలో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆ రోజు ఉదయం పది గంటల నుంచి నిర్వహించనున్న శిబిరంలో యువకులు, ఆసక్తి ఉన్న వారు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని కోరారు.


మాట్లాడుతున్న జయరాజ్

సరిపడా నీటిని సరఫరా చేయాలని వినతి

పలాస: పలాసలోని జ్యోతిరావు పూలే గురుకులంలోని 202 మంది విద్యార్థులకు సరిపడా మంచి నీటిని సరఫరా చేయాలని ఆరోగ్య పరిరక్షణ కమిటీ ప్రతినిధులు బి.ఓంకార్, బి.ఆనందరావు కోరారు. ఈ ఆర్డీవో సీతారామ్మూర్తికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అద్దె భవనంలో ఉంటున్న విద్యార్థులకు నీటి సదుపాయం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు.


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

మందస: రైతులు జీడిమామిడి పంటకు తెగుళ్లు ఆశించకుండా అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవనశాఖ సహాయాధికారి సవర శ్రీరాం అన్నారు. గిరిజన ప్రాంతాలైన రాయికోట, టంగరాపుట్టి గ్రామాల్లో మంగళవారం తోటబడి, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని రైతులతో మాట్లాడుతూ సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పొగమంచు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో జీడిమామిడి తోటలకు టీదోమ తెగులు సోకే అవకాశముందన్నారు. జీడి చెట్లు లేత చిగురు, మొగ్గ, పూత, పిందె దశలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తెగుళ్ల నివారణకు వినియోగించాల్సిన మందులు, పిచికారిణీ చేయాల్సిన విధానం వివరించారు. టంగరాపుట్టి సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సవర నవిత, సవర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు తనిఖీ

కోటబొమ్మాళి: జాతీయ రహదారి కన్నెవలస వద్ద గల సూర్యచంద్ర హిందుస్థాన్ భారత్ పెట్రోల్ బంక్‌ను మండల సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ రాము మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, పెట్రోల్, డీజిల్ కొలతలు, నాణ్యతను పరిశీలించారు.